


ఎండ ఫెళ్ళున కాస్తుంది. నేను అసహనంగా కదిలాను. బస్సు ఇంకా రాలేదు. సమయం 3 45 కావస్తుంది. కారుతున్న చెమట తుడుచుకుంటూ సిమెంట్ బల్లమీద కూర్చున్నాను. నా పక్కనే మరో కుటుంబం కూడ కూర్చుని ఉన్నారు. బహుశ వాళ్ళు బస్సుకోసం వెయిట్ చేస్తున్నారు కాబోలు, వాళ్ళమ్మాయి అనుకుంటా

"వయస్సు పదహారు"

"నీలం వోణి"

"నొక్కుల జుట్టు"

తనవంక దొంగ చూపులు చూడడం గమనించాను. నేను ఆమె వంక పరిశీలనగా చూడడం మొదలుపెట్టాను.

ఆడపిల్లలు నా వంక ఒక్కక్షణం చూడాలనిపించే అందం నాది. ఆ అమ్మాయి నావంక వోరగా చూస్తుంటే మెడ నిక్కపొడిచి సర్దుకొని కూర్చున్నాను. నేను ఓ ప్రైవేటు కంపెనీలో ఏజంటుగా బెంగుళూరులో మొన్ననే చేరాను. నాలుగురోజులు సెలవు తీసుకొని బెంగుళూరు నుండి ఏలూరు వచ్చాను. సెలవు అయిపోయింది. వెళ్ళక తప్పదు. కొత్త ఉద్యోగం కనుక ఉత్సాహంగానే ఉంది.

ఇంతలో

"బాబు ధరమముబాబు" నా ఎదురుగా ఓ బిచ్చగత్తె

"వెళ్ళు, వెళ్ళు" అన్నాను.

"బాబు దయగల అయ్యా, పేద్దాన్ని ధరమం సెయ్యండి బాబు" అంటూ దీనంగా నిలిచింది.

ఆ నీలపు వోణి అమ్మాయి నావంక చూస్తోంది. బహుశః నేను ఇస్తానో లేదో చూడాలని కాబోలు.

ఆడపిల్ల ముందు ప్రెస్టేజ్ ఇష్యూ

తప్పలేదు ఇవ్వడం, 'ఇందా' అంటూ పావలా బిళ్ళతీసి ఠీవిగా ఆ అమ్మాయి చేతిలో విసిరాను.

"ధరమ ప్రభువులు, మీరు సల్లగా ఉండాలి" అంటూ "నడిపించు నాదేవా" అంటూ పాడుకుంటూ వెళ్ళిపోయింది.

నేను ఆ అమ్మాయి వంక చూసాను. ఆ అమ్మాయి నా వంక చూసీ చూడనట్టుగా ఎటో చూస్తోంది. ఇంతలో నా ఆలోచనలకు బ్రేకు పడినట్టుగా దుమ్ము రేపుకుంటూ వచ్చి నిలబడింది సూపర్ డీలక్స్ బస్సు. విజయవాడ బెంగుళూరు అన్నబోర్డు చూసి నేను నా సూట్ కేస్ తీసుకొని బస్సు ఎక్కేముందు ఆ అమ్మాయి వంక చూసాను. ఉహూ, ఎటో చూస్తోంది. నేను మెల్లగా లోనికి నడిచాను. మెల్లమెల్లగా జనంకూడా లోపలికొచ్చి వాళ్ళ నెంబర్లు చూసుకొని ఆయా సీట్లలో కూలబడుతున్నారు. నేను కిటికి వైపు కూర్చుని బయటచూస్తూ కూర్చున్నా. ఆ నీలం వోణి అమ్మాయి కుటుంబం అలానే నిలబడి వుంది. వాళ్ళ బస్సు ఇంకా రాలేదు కాబోలు, ఒకసారి వాచీ చూసుకొన్నాను. 4 45 కావస్తుంది.

బస్సు లేటుగా వచ్చింది.(ఎప్పుడు ముందొచ్చి ఏడుస్తాయని) రేపు ప్రొద్దున ఏ తొమ్మిదికో, పదికో చేరుకుంటాను. ఉఫ్! గాలి ఆడటంలేదు. చెమటలు కారిపోతున్నాయి. ఇంకా బస్సు కదలదేం?!

"ఏ నరునికి ఓపిక ఉండునో వాడే బస్సు వాళ్ళతో వెగ్గుకు రాగలడు రా భడవా" అని పెద్దన్న మాటలు గుర్తుకొచ్చాయి.

మరో జన్మలో నేను డ్రైవర్ గాపుట్టి ఈ డ్రైవర్ గాడ్ని పాసింజర్ గా పుట్టించి ఏడిపించాలని పించేంత కోపమొచ్చింది.

నేను ఆమెకథ వ్రాయడానికి ఒక సంఘటన నాకు బాగా సహకరించింది. నేను మా ఆంటీ వాళ్లతో బెంగుళూరు వెళ్తున్నాను. మా ముందు సీటులో ఒక స్త్రీ ఒక యువకుడు కూర్చుని ఉన్నారు. బస్సుకదిలిన నుండి మార్కాపురంలో ఆగేవరకు అదే పనిగా మాట్లాడుతున్నాడు. ఆ అమ్మాయి మాత్రం ఒకటి, అర మాట్లాడుతుంది. మేము మార్కాపురంలో భోజనాలు చేయడానికి దిగాము. వాళ్లది మా పక్క టేబులే. అనుకోకుండా వాళ్ళసంభాషణ నా చెవికి ఒకటి, అర చేరుతున్నాయి. అతను అవి, ఇవి చాలా తెప్పించి ఆమెను తినమని బతిమాలుతున్నాడు. కాని ఆమె చాలా ఇబ్బందిగా ఫీలవుతుంది. మీల్స్ బిల్లు దగ్గరకూడా వాళ్ళిద్దరు గొడవ పద్తున్నారు. నేను అనుకోకుండా వాళ్ళను గమనిస్తున్నాను. (ఆడ బుద్ధిపోదుకదా!) ఆ తరువాత ఓ అరడజను వీక్లీస్, రెండు కిళ్ళీలు, పట్టుకొని వచ్చాడు. అలా అతడు ప్రతిదీ అడగకుండానే తెచ్చి పెడ్తున్నాడు. మరునటి రోజు బెంగుళూరు వచ్చేసాము.



ఆమె (పొట్టి) థాంక్స్ చెప్పి ఫస్ట్ స్టాపులో దిగింది. పాపం మొహం వ్రేలాడేసుకొని దిగాలుగా చూస్తున్నాడు. ఆమె వెళ్ళిపోతూవుంటే మేము కూడా ఆమెతో పాటు దిగాము. ఆమెను రిసీవ్ చేసుకోడానికి మరో స్త్రీ వచ్చింది. "ఎలా జరిగిందే ప్రయాణము" ఆమె అడుగుతుంది. "నా మోహంలా జరిగింది. పలకరించినందుకు ప్రాణాలు తోడేసాడు. కొంచెము మాట్లాడితే చాలు మరీ అతి చనువు ప్రదర్శిస్తారు ఈ మగాళ్ళు" అంటోంది విసురుగా, ఆ మాటలు కూడా నా చెవిన పడ్డాయి. (మరిపక్కనే ఉన్నాము కదా) ఆ సంఘటన అలా నిలిచిపోయింది నాలో. ఇన్‌స్పిరేషన్ కూడా కల్పించింది. ఇక ఎటువంటి మూడ్‌లో వ్రాసానంటారా? సాయంత్రం ఒంటరిగా పూలమొక్కల మధ్య కూర్చుని, చల్లని పిల్లగాలుల ని ఆస్వాదిస్తూ, వేడి వేడి కాఫీ ఎదురుగా పెట్టుకొని, టేప్‌లో 'ఆజారే పరదేశీ' లతాజీ పాటవింటుంటే మంచి మూడ్ వచ్చేసింది. మరో పక్క 'ఆమె' కథ కూడా వచ్చేసింది.

— నూరున్నీసా

రావడమే లేటు, ఆ పైన కాఫీలు, టిఫినులు, బ్రాత్రూమ్ పనులు, ఆపైన బాతాఖానీ కొట్టుకుంటూ మెల్లగా వస్తారు అనుకున్నా విసుగ్గా.

"వేరు శనక్కాయలు, వేరు శనక్కాయలు సార్ వేడిగా ఉన్నాయి తీసుకొంటారా?" అని ఓ పదేళ్ళ అబ్బాయి బస్సుబయట నుండి అడుగుతున్నాడు. వాడ్ని చూడగానే జాలి వేసింది.

"రూపాయివి ఇవ్వు" అన్నాను

వాడు గబగబ పొట్లంకట్టి ఇచ్చాడు. వాడికి డబ్బులు ఇచ్చి తింటూకూర్చున్నాను. ఆ పొట్లం ఖాళీ అయ్యేసరికి డ్రైవర్ మహానుభావుడు కరుణించి వచ్చినట్టున్నాడు. ఏడు కొండలవాడా వెంకటరమణా, గోవిందా, గోవిందా" అని మనస్సులో వెంకన్న బాబుకి దణ్ణం పెట్టుకున్నాను. కారాకిళ్ళీ నములుకుంటూ పాసింజర్స్‌ని లెక్కబెట్టు కుంటున్నాడు కండక్టరు. నా పక్క సీటు ఖాళీగానే ఉంది.



అయితే బస్సు బయలుదేరే సమయానికి ఓ స్త్రీ కంగారుగా వచ్చింది.

"ఎక్స్‌క్యూజ్‌మి మీ సీటు నెంబర్?" అంది

ఆమె కంఠం చాల తియ్యగా ఉంది. నేను తేరుకుంటూ 'ఫార్టీటూ' అన్నాను.

"థాంక్ యూ" అంటూ నా పక్కన కూలబడింది.

ఆమెకి ఇరవై ఏళ్ళు ఉంటాయేమో!

జుట్టు వదిలేసింది.

కత్తిరించిన కనుబొమలు"

నీలిరంగు జాకెట్టు.

చిన్నచిన్న పూలున్న నీలిరంగు చీర.

పెదాలకి లైటుగా లిప్‌స్టిక్.

తెల్లని తెలుపు. చూడాలనిపించే రూపం ఆమెది. బస్సు కదిలింది. గాలి కదలికకు ఆమె ముంగురులు నన్ను తాకుతున్నాయి. ఆమె వెచ్చని ఊపిరి నాకు తగులుతోంది. ఆమె శరీర భాగాల నుండి వచ్చే గుబాళింపు నాసికాపుటాలను తాకి నన్ను మత్తెక్కిస్తోంది. నాకు ఇది మొట్టమొదటి అనుభవం— ఒక స్త్రీ ఇంత దగ్గరగా కూర్చోవడం. మా ఇద్దరి మధ్య నల్లని ఒక హేండిల్ మాత్రమే!

"ఎందాక వెళ్తున్నారు?" ఆమె ప్రశ్న

"బెంగుళూరు" చెప్పా.

"రియల్లీ! మీది నేటివ్ బెంగుళూరా?"

"ఉహు కాదు ఏలూరు, ఉద్యోగం బెంగుళూరులో"

"ఎక్కడ"

"జె అండ్ కె ఫైనాన్స్ కంపెనీలో"

"అచ్చా! బెంగుళూరులో ఎక్కడ ఉంటారు"

"జైనగరలో" మరిమీరు.... అంటూ మధ్యలో ఆగాను. అసలు మాది నేటివ్ హైదరాబాద్, కాని రాజ్‌నగర్‌లో సెటిలయ్యాం. ముప్పయ్ యేళ్ళుగా మా నాన్నగారు రాజ్‌నగర్‌లో పనిచేస్తున్నారు. దానితో మా నేటివ్ రాజ్‌నగర్ అయ్యింది. రామ్‌లాల్ అండ్ సన్స్ కంపెనీలో స్టెనోగా చేస్తున్నాను. యమ్.జి.రోడ్ ఉంది చూసారూ! ఆ లోకాలిటీలోనే ఓ చిన్న రూమ్ తీసుకొని ఉంటున్నాను. నాకు తోడుగా మా బామ్మ, మా తమ్ముడు ఉంటారు" చెప్పింది.

ఆమె చాలా చనువుగా మాట్లాడుతోంది. ఆమెకి తెలుగురాదు కాబోలు, ఇంగ్లీషులో మాట్లాడుతోంది. ఆమె ఇంగ్లీషు ఉచ్చారణ చాల బాగుంది. మాట్లాడుతుంటే ఆమె పెదవుల కదలిక చూడముచ్చటగా ముద్దు పెట్టుకోవాలనిపించేంత అందంగా ఆకర్షణీయంగా ఉన్నాయి.

మా పరిచయం ఇంకా ముందుకువెళ్ళింది. ఒక్కటేమిటి సినిమాల గురించి, రాజకీయాల గురించి, బుక్స్ గురించి మాట్లాడు కున్నాము.

"రాజకీయ నాయకులలో మీ కెవరంటే ఇష్టం?" అడిగాను.

"నాకు ఇందిరాగాంధీ అంటే చాలా ఇష్టం" అంది కనురెప్పలు ఆడిస్తూ

"మరి మీకు?"

ఒక్క క్షణం ఆలోచించి 'గాంధీజీ' అన్నా.

"సినిమా స్టార్స్‌లో మీ అభిమాన నటి, నటుడు ఎవరు?" అని ప్రశ్నించింది నావంక చూస్తూ...

"ఎ.ఎన్.ఆర్, ఎన్.టి.ఆర్, సావిత్రి, శారద" నా నోటికొచ్చిన పేర్లు చెప్పేశాను".

ఆమెకి దిలీప్‌కుమార్, అమితాబ్‌బచ్చన్ అంటే చాలా ఇష్టంట. కన్నడ రాజ్‌కుమార్ అన్నా అభిమానమేనట. ఇంగ్లీషు సినిమాలు కూడ బాగా చూస్తుంది కాబోలు రోజర్‌మూర్, సీన్‌కానరీల గురించి చా లా ఉత్సాహంగా చెప్పింది.

ఆమె నాకళ్ళలోకి సూటిగా చూసి మాట్లాడుతుంటే గుండెలో అదో రకమైన స్పందన మొదలయ్యింది. నరాలలో తీవ్రత, వెచ్చని రక్తము స్త్రవున పాకుతున్నట్టు అనిపించింది. మరి ఆమెకి ఎట్లా అనిపిస్తోందో నన్ను చూస్తుంటే....

ఒక్కక్షణం మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం.

నేను బస్సులో నుండి బయటకు చూసాను. అప్పుడే సూర్యుడు తన డ్యూటీ ముగించుకొని పశ్చిమ దిక్కుకి నాలిపోతున్నాడు. అలా చూస్తున్న నా కంట్లో ఏదో పడింది. 'అబ్బా' అంటూ కన్ను మూసుకొన్నాను.

"వాట్ మిస్టర్ వాట్ హేపెన్డ్?"

"కంట్లో ఏమైనా పడిందా" ఆదుర్దాగా అడిగింది. అవునన్నట్టు నేను తలాడించాను.

"ఏదీ నన్ను చూడనివ్వండి" నాకు ఎదురుగా తిరిగింది. క్షణంలో ఆమెమృదువైన హస్తాలు నా కంటిని తాకాయి.

"ఏదీ కన్ను తెరవండి"

"ఉహు కనుగుడ్డు ఇటు తిప్పండి, ఉహు పైకి తిప్పండి" నోటితో గట్టిగా ఊదింది. ఇంకా ఆమె నాకు దగ్గరగా...

పక్కసీట్లలోని మగపురుగుల కళ్ళు మావంక ఆసక్తిగా చూస్తున్నాయి. ఆమె స్పర్శలో గిలిగింత, తన కర్చీఫ్‌తో మెల్లగా ఆ నలక తీసింది.

"మైగాడ్ ఎంత పెద్ద నలక పడిందో చూసారా! బయట పెట్టకండి తల, ఎంత ఎర్రగా వున్నాయో మీకళ్ళు" ముంగురులను వెనక్కితోస్తూ "ఏమండి కర్చీఫ్‌ని నోటిగాలితో ఊది కంటిని అద్దండి. కళ్ళలో నీళ్ళురావడం తగ్గుతుంది" అంటూ తన సుకుమారమైన శరీరాన్ని సీటుకి చేర్చింది.

ఆమె తాకిన భాగమంతా తియ్యటిబాధతో మూలిగింది. నాగుండె నిమిషానికి 144 సార్లు కొట్టుకుంటుంది. నా శరీరంలో రక్త తీవ్రత పెరిగింది. శరీర ఉష్ణోగత 98.4 నుండి 102 డిగ్రీల వరకు పెరిగినట్టు అనిపించింది. మా ప్రక్కసీటు వాళ్ళు ఒకళ్ళవైపు ఒకళ్ళు చూసుకొంటూ నెవులు కొరుక్కుంటున్నారు. వాళ్ళకళ్ళలో అసూయ.... నేను గర్వంగా ఫీలయ్యాను, ఒక అపరిచిత స్త్రీ నాపై అంత ఇంట్రస్ట్ చూపిస్తున్నందుకు కంట్లోపడ్డ నలకకి థాంక్స్ చెప్పకున్నాను.

ఆమె వంక తిరిగి "చాలా థాంక్సండీ, మీకు శ్రమ కలిగించాను" అన్నా.

"ఇట్సాల్‌రైట్, ఇందులో శ్రమ ఏముంది! ఒకే ఊరిలో పనిచేసేవాళ్ళం. తోటి మనిషికి సహాయం చేయకపోతే ఎట్లా" అంది నవ్వుతూ. ఆమె నవ్వినపుడు దానిమ్మ గింజల్లా పొందికగా అమరిన ఆమె పలువరస తళుక్కుమంది. నేను ముగ్ధుణ్నయిపోయాను.

ఆమె నావంక తదేకంగా చూస్తోంది. నాగుండె లయతప్పింది. ఆమె నవ్వేస్తూ "మీ ముక్కు చాలా బాగుంది. సూటిగా ఉంది. మీరలా తుడుచుకుంటుంటే ఎర్రబడి ఇంకా బాగుంది. నాకు పొడుగు ముక్కువాళ్ళంటే భలే ఇష్టం. మా తాతగారికి ఉండేది పొడుగాటి ముక్కు, చిన్నప్పుడు ఆ ముక్కుతోనే ఆడేదాన్ని నేను" అంది నవ్వుతూ.

నేను సిగ్గుపడ్డాను.

ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాను.

కాసేపు ముక్కుల మీద కెళ్ళింది మా ప్రసంగం—

ఆమె మోములో చిరునవ్వు నాకింత ఆమెకు అందాన్ని తెచ్చిపెడుతోంది.

ఆమె నవ్వుతూ "నా చిన్నపుడు మా అమ్మ నాముక్కు సాగదీసేదట, పొడవైన ముక్కు అవ్వాలని కాని మొద్దు ముక్కు అయ్యి కూర్చుంది" ఉహు కాదండి, మీ ముక్కు మీ అందానికి తగ్గట్టుగా ఉంది. ముఖ్యంగా మీ




## అలవాటు

"మీకు ఈ పాడు సిగరెట్ ఎలా అలవాటు అయిందండీ బాబూ!" అడిగింది భార్య.

"ఏం చెయ్యమంటావే! ఎక్కడికెళ్ళినా చిల్లర లేదని ఆ ఖరీదుకు సిగరెట్స్ ఇస్తున్నారు. ఊరికినే వస్తున్నాయి కదాని అలవాటు చేసుకున్నాను" అన్నాడు భర్త.

—నగేష్ (విజయనగరం)





## రాలేదు

బస్టాప్ లేని ప్రదేశంలో బస్సును ఆపమన్నాడు రామారావు డ్రైవర్‌తో.

"మీ ఇల్లు ఎక్కడో చెప్పవయ్యా! అక్కడే దింపేస్తాను' అన్నాడు డ్రైవర్ కోపంగా.

"అబ్బే... ఆ సందులోకి బస్సు రాలేదు లెండి!" అనేసి దిగిపోయాడు రామారావు.

నగేష్, (విజయనగరం)

కళ్ళు చాలా చక్కటి కళ్ళు" ఆమె పకపక నవ్వుతూ "భలేవారే! నన్ను ములగ చెట్టు ఎక్కిస్తున్నారు. నా ముక్కు బాగుందని నన్నేమి వెక్కిరించక్కర్లేదు" అంది మూతి సున్నాలా చుడుతూ.

ఆమె నవ్వుతుంటే ఏదో జలపాతం గలగల పారుతున్నట్టుంది. నా హృదయ స్పందన నాకే విచిత్రంగా వినిపిస్తోంది. ఆమె పెదవులను ఒకసారి ముద్దుపెట్టుకుంటే... నా ఆలోచనలు ఇలా సాగుతున్నాయి.

"ఒక తమాషా చెప్పనా" అంది నా ఆలోచనలకు బ్రేకు వేస్తూ—

"ఏమిటండి?"

ఇంతసేపు నుండి మాట్లాడుకుంటున్నా ఒకరి పేర్లు ఒకరికి తెలియవు. ఇంతకు మీ పేరేమిటి? అంది పెదవిని వెనకి నమలుస్తూ—

ఊహించుకోండి

ఊహు, క్లూ ఇవ్వండి

"ఓ.కె. 'ఎన్' అక్షరంతో మొదలవుతుంది"

"అచ్ఛా! ఆ..... నరేంద్ర"

"ఊహు"

"నరేన్"

"ఊహు"

"నారాయణ్"

"ఊహు"

"నీల్"

'ఊహు".

"నిరంజన్".... కాదన్నట్టు తల అడ్డంగా తిప్పాను.

"నళినీకాంత్, నవమోహన్, నటరాజ్ ఏమిటబ్బా మీ పేరు?" అంది చక్రాల్లా కళ్ళు తిప్పుతూ

"ఊ..... నీరజ్ ఊహు"

"నవకాంత్, నూతన్, నరేన్,నరసింహారావు, నిశ్చల్" అన్నిటికీ కాదన్నట్టుగా తలవూపాను.

"ఉఫ్! మీ పేరేమిటో చెప్పెయ్యండి మహాశయా!" అయితే ఓడిపోయారన్నమాట"

"ఊహు, ఓడిపోలేదు కాని, చెప్పమని రాజీకొచ్చాను"

"అయితే వినండి నాపేరు నా... గే... ం... ద్ర... కు... మా... ర్ అని ఒక్కొక్క అక్షరం ఆగి ఆగి చెప్పాను"

"నా... గే... ం... ద్ర... కు... మా... ర్ భలే తమాషాగా ఉంది! అయినా మీ ఆంధ్రావాళ్ళ పేర్లు అంతగా నాకు తెలియవు"

"ఏమండి మీరలా విడదీసి మాట్లాడకండి. నాగేంద్ర కుమార్ నాపేరు. మాఇంట్లో అందరూ 'నాగు' అని పిలుస్తారు"

"నేను మాత్రం మిమ్మల్ని కుమార్ అని పిలుస్తాను" అంది చెయ్యిని చెక్కిట చేరుస్తూ.

ఆమెని చూస్తుంటే నాలో రక్త తీవ్రత పెరుగుతోంది. ఆమె పెదవులని తన పెదవులని గట్టిగా కలపాలనిపించింది.

"నా పేరేమిటో మీరు కనుక్కోండి" అంది నా ఆలోచనలని భగ్నపరుస్తూ,

క్లూ ఇవ్వండి మీరు కూడ"

"ఊ.... 'యమ్' అక్షరంతో మొదలవుతుంది"

"మధూలిక"

ఊహు

"మాధవి"

ఊహు

"మనోరమ"

"ఊహు"

"మాలతి"

ఊహు"

మాధురి కళ్ళతో కాదన్నట్టు తిప్పింది.

"మల్లిక, మాలిని, మీనాక్షి, మోహనా, మార్తా, మేరి, మోహిని, మంజరి, మధుబాల, మౌన, మంజుల, మాళవిక నాకు ఓపిక నశించింది.

అన్నింటికి కాదన్నట్టు తల ఊపింది. చివరకి,

"సరే చెప్పేయండి మేడమ్"

"ఓడిపోయారన్నమాట" అంది అల్లరిగా

ఊహు లేదు నేనూ మీలాగే రాజీకొచ్చాను"

"మౌనికా" అంది.

ఎంత బాగుంది పేరు అనుకున్నాను. ఆమె రూపానికి తగ్గట్టుగా ఉంది. నేను తేరుకుంటూ "చాలా బాగుంది మీ పేరు"

"థాంక్యూ" అంది కనురెప్పలను క్రిందికి దించుతూ. ఆమెని చూస్తుంటే అవ్యక్తమైన భావ సంఘర్షణకు లోనవుతున్నాను. నేను ఆమెను ప్రేమించ లేదుకదా! ప్రేమంటే ఇలానే మొదలవుతుంది కాబో తను చాలా కథలు చదివాడు, బస్‌స్టాపుల్లో, కాలేజీ టైప్ ఇన్‌స్టిట్యూట్స్‌లో, బస్సుల్లో ఎక్కడ పడితేలక్క ప్రేమలు పుడుతున్నాయి. తన కథ కూడ అలా మొదలవుతుందా. ఆమెకూడ తనని ఇష్ట పడుతోంద ఇంత అందమైన యువతి అంతమంది మగవాళ్ళు ఉన్నా తనతో అంత దగ్గరగా, చనువుగా బిహేవ్ చేస్తుంది అంటే ఆమె తనని లైక్ చేస్తోందా! ఆమె ఏదో ఒక నాతో మాట్లాడుతూనే ఉంది. నా ఆలోచనలు ఎక్కడెక్కడో విహరిస్తున్నాయి. ఇంతలో బస్సు మార్కాపురంలో ఆగింది. పాసింజర్ల భోజనాల స్టాపు అది

ఇద్దరం దిగాము. ఎదురుగా ఉన్న హోటల్‌లో దారితీసాము. నేను మీల్స్ ఆర్డర్ చేసాను. కొద్దిసేపుకి మీల్స్ వచ్చాయి. ఆమె కూరలు సరిగ్గా తినలేక పోతోంది

"మీ ఆంధ్రావాళ్ళ కూరల్లో కారమెక్కువ" అంది

నేను అప్రయత్నంగా తలూపాను.

"నేను ఆంధ్రా అబ్బాయిని చేసుకొంటే నాతోపాటు అతను కూడా..." మధ్యలో ఆపి ఫకాలున నవ్వింది.

పొరమారింది.

నేను అప్రయత్నంగా ఆమె తలమీద కొట్టాను.

ఇద్దరం నవ్వేసుకొన్నాం.

భోజనాలు ముగిసాయి.

బిల్లు నేనే 'పే' చేస్తాను. ఆమె ఒప్పుకోలేదు. అయి నేను బిల్లుతీసుకోలేదు. చాలసేపు దెబ్బలాడిం అలిగింది, "ఇంకోసారి మనం కలిసి ప్రయాణించే అప్పుడు మీరే 'పే' చేద్దురుగాని"

"పెద్ద గొప్పలేండి స్నేహం స్నేహమే, డబ్బు డబ్బే మీరు ఇలా చేయడం నాకు నచ్చలేదు" అంది.

నేను నవ్వి ఊరుకొన్నాను.

తన ప్రైవేట్ బ్యాగ్‌లోని వక్కపొడిని తీసి అరచేతిలో వేసింది. ఆమె మునివేళ్ళు నా అరచేతి తగిలాయి.

నా నరాలు ఒక్కసారి జివ్వుమన్నాయి.

ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ బస్సు ఎక్కాము. బస్సు కదిలింది. మా కబుర్లు కాలక్షేపమేయ



లేకుండా సాగిపోతున్నాయి. "ఈరోజు ప్రయాణం చాల సరదాగా గడిచింది కదూ!" అన్నాను.

అవునంది. ఆమెకు నిద్ర ముంచుకొస్తోంది కాబోలు నాకు గుడ్‌నైట్ చెప్పి నిద్రలో వొరిగిపోయింది. వాచీ చూసుకొన్నాను. 11–10 అయ్యింది. ఆమె మొహంలో అలసట స్పష్టంగా కనిపించింది. బస్సులో ప్రయాణీకులు కూడ మెల్లగా నిద్రలోకి జారుకొన్నారు. నిద్రలో ఆమెతల నా భుజంమీద వొరిగింది.

ఆమె స్పర్శ...

ఎడారిలో ఒయాసిస్సులా

మండుటెండలో మంచు కురిసినట్లు

నా ఎదలో పన్నీరు జల్లు కురిసింది. నా గుండె వేగంగా కొట్టుకుంటోంది. నా చేతులతో ఆమె బుగ్గలను తాకాను. ఆమె తలను నా భుజం మీద ఇంకా గట్టిగా అదుముకొన్నాను. ఆమెని ఇంకా గట్టిగా ఎదకి అదుముకోవాలనిపించింది. ఆమెని తాను ప్రేమిస్తున్నాడా! వాంఛిస్తున్నాడా, లేక ఆరాధిస్తున్నాడా? 'ప్రేమ వేరు, ఆరాధన వేరు, వాంఛ వేరు' అని ఎక్కడో చదివాడు.

ఆమెకూడ ఇష్టపడితే తల్లితండ్రులను ఎదిరించి ఆమెను పెళ్ళి చేసుకోగలడా, ఇంకా ఏవేవో ఆలోచనలు...

సడన్‌గా నామెదడులో స్నేహితుడు మూర్తి చెప్పిన సంఘటన గుర్తుకొచ్చింది. ఒక అమ్మాయి బస్సులో అతనితో పరిచయం చేసుకొని చాలా చనువుగా మెలిగిందట. తరువాత ఆ అమ్మాయి తాను కాల్‌గర్ల్‌నని రోజుకు 50 రూపాయలు తీసుకొంటానని, ఆమెకు డబ్బు అవసరమని ఆ డబ్బుతో తాను బొంబే వెళ్ళాలని తన ఉద్దేశ్యం బయటపెట్టిందట. తరువాత మూర్తి ఆ అమ్మాయిని తనతోపాటు విజయవాడ తీసుకొచ్చి ఓ వారంరోజులు ఉంచుకొని పంపేసాడు. కొంపదీసి ఈ అమ్మాయి కూడా.... అలాంటి దేమో, ఇంత చనువుగా ఒక మగాడితో...

పైగా ఒంటరిగా ఉన్న ఆడపిల్ల...

తనని కూడ అలా కోరదుకదా!

ఆమె వంక చూసాను. విరియబోతున్న గులాబీలా ముడుచుకొని నిద్రపోతోంది. ఛీఛీ అలాంటి అమ్మాయి కాదేమో! ఒకవేళ ఆమె తనని కోరితే ఒప్పుకోవాలా, వద్దా?... తన మెదడులో ఇలాంటి ఆలోచనలు ప్రవేశించాయి. ఏమిటీరోజు ఇలాంటి రకరకాల ఆలోచనలతో సతమతమవుతున్న నాకు నిద్రపట్టేసరికి అర్ధరాత్రి ఎప్పుడో దాటిపోయింది.

* * *

డ్రైవర్ లేపేవరకు నాకు మెలకువ రాలేదు.

"సార్ బెంగుళూరు వచ్చేసారు. రెండో స్టాపుకూడ వచ్చేసింది" అన్నాడు నవ్వుతూ. మైగాడ్! ఇంత మొద్దు నిద్రపోయానేమిటి చెప్మా అనుకున్నాను. చటుక్కున ప్రక్కసీటులో చూసాను.

ఆమెలేదు!

చాలామంది ఫస్ట్‌స్టాపులోనే దిగిపోయారు.

నాకు భయమేసింది.

ఈమె పిక్‌పాకెటర్ కాదుకదా!

ఆ ఆలోచన రాగానే గుండె ఝల్లుమంది.

జేబులో డబ్బును చూసుకొన్నాను, వాచీ చూసుకొన్నాను.

మెడలో గొలుసు, చేతిలో ఉంగరం చూసుకొన్నాను. అన్నీ ఉన్నాయి. స్థిమితపడింది. సూటుకేసు తీసుకొని క్రిందికి దిగాను. నామతిలో ఆమె ఏమైంది అన్న ప్రశ్న తొలిచేస్తోంది.

జేబులో సిగరెట్ ప్యాక్ తీయబోతే ఒకమడచిన కాగితం క్రింద పడింది. చేతిలో తీసుకొన్నాను. టాక్సీవాడ్ని పిలిచి అడ్రసు చెప్పి కూర్చున్నాను. ఉత్తరం తీసాను. నా గుండె ఎందుకో దడదడలాడింది. ఉత్తరం ఇంగ్లీషులో గుండ్రని అక్షరాలతో మెరుస్తుంది.

డియర్ నాగేంద్ర కుమార్,

నమస్తే, నేను చెప్పకుండా వెళ్ళిపోతున్నాను. మిమ్మల్ని లేపాలనుకొన్నాను. మంచినిద్రలో ఉన్నారు. అందుకే లేపలేదు. మీరు నన్ను క్షమించాలి. ఈ రోజుల్లో, ఈ దేశంలో నాలాంటి స్త్రీలకు రక్షణలేదు. ఒంటరిగా ప్రయాణించే నాలాంటి స్త్రీలకు మగవారి అసహ్యపు మాటలు, చూపులు, వెక్కిరింతలు వినిపిస్తూనే ఉంటాయి. మనిషి ఎదుగుతున్నాడు, కాని సంస్కారపథంలో అడవి మనుషులుకన్నా నీచంగా దిగజారాడు. అందుకే ఏదో ఒక రక్షణ చూసుకోవాలి. ఎవరో ఒకరి అండ ఉంటే మిగతావారి ప్రమాదం తప్పుతుంది. అందుకే మీతో చాలా చనువుగా ఉన్నాను. మిగతావారి కామెంట్స్ బారి నుండి తప్పించుకోడానికి మీతో చాల చనువుగా మాట్లాడాను, ప్రవర్తించాను. మీతో చనువుగా ఉన్నందుకే మిగతావారు నన్ను పట్టించుకోలేదు. అదే నేను ఒంటరిగా ఉంటే?... మీకు అర్ధమయిందనుకుంటాను. ఇలాంటి దూరపు ప్రయాణాలలో స్త్రీలు ఒంటరిగా ప్రయాణించరు. ఒంటరిగా ఉన్న నేను మీ అండ సంపాదించాను. నేను ప్రవర్తించిన తీరును, చనువును మీరు మరోలా అర్ధం చేసుకోవద్దు; మీరు నాకోసం మీల్స్‌కి డబ్బు ఖర్చుపెట్టారు. నాకలా ఇష్టముండదు. ఆ మనీని మీ జేబులో వేసాను. మీ స్నేహ భావానికి కృతజ్ఞతలు. మీలాంటి వారితో ఇప్పుడిప్పుడే అవసరంలేదు. నేను సురక్షితంగా ఇంటికి చేరుకోగలను. ఇంటికి కూడ క్షేమంగా చేరుకోని రోజులువస్తే మీలాంటి వారిని నేను క్షణం, క్షణం వెతుక్కోవలసి వస్తుంది. కాబోలు. నేను ఫస్ట్‌స్టాప్‌లోనే దిగిపోతున్నాను.

ఉంటాను

మౌనికా.

ఆ ఉత్తరం చదివిన వెంటనే నా హృదయమంతా బాధగా మూల్గింది. సిగ్గుతో చచ్చిపోయాను. ఆ అమ్మాయి ఉత్తరం నా ముఖం మీద బలంగా గుద్దినట్టు అనిపించింది. నా ప్రవర్తన బయట ఎంతో మంచిగా, మేడిపండులా ఉంది. కాని తాను మనస్సులో ఆమె గురించి ఎంత నీచంగా ఆలోచించాడు? తన ఆలోచనలు ఆమెకు తెలిసి ఉంటే తననికూడ అసహ్యించుకునేదేమో! ఒక స్త్రీ తనతో చనువుగా మాట్లాడినంత మాత్రాన, విన్ని విధాలుగా తను ఆలోచించాడు. ఆ చనువును ప్రేమ అనుకొన్నాడు. అమెను పిక్‌పాకెటర్‌గా, వేశ్యగా ఊహించుకొన్నాడు. స్త్రీ ఎంత ఎదిగినా స్వేచ్ఛగా ఎందుకు తిరగలేక పోతోంది? 'ఎందుకేమిటి? నీలాంటి నీచమైన మగవాళ్ళు ఉన్నందుకే' అని అద్దంలో కనిపిస్తున్న నా ప్రతిరూపమే నన్ను హేళన చేసింది.

టాక్సీ ఆగింది.

మనీ పే చేసి దిగుతుంటే సెంటర్‌లో ఉన్న గాంధీజీ విగ్రహం నావంక చూస్తున్నట్టు అనిపించింది. నేను సిగ్గుతో తలవంచుకున్నా. తోటి స్త్రీని స్త్రీగా చూడక నీచమైన భావాలతో మానవత్వం, మర్యాద మరిచి ప్రవర్తించే నువ్వు మగవాడివేనా! అని నా అంతరాత్మ నన్ను వెక్కిరిస్తున్నట్టు అన్పించింది. నా హృదయంలో ఆమె గురించి ఏర్పరచుకున్న 'మంచుతెరలు' కరిగి అణువణువు మౌనికా నన్ను క్షమించు! అని నా హృదయం మౌనంగా రోదించింది.

"పూజనీయ మహాభాగాః
పుణ్యాశ్చ గృహ దీప్తయ
స్త్రీయః శ్రియోగృహో ప్రోక్తా
స్తస్మా ద్రక్ష్యా విశేషితః"

అని మా మాష్టారు చెప్పిన పద్యం గుర్తుకొచ్చింది నాకు. తిరిగి నా జీవితంలో ఏ స్త్రీని నేను అగౌరపరచలేదు. నా జ్ఞాపకాలలో గుప్తంగా నిలిచిపోయింది ఆమె!

*

